# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 13 నవంబర్ 2024 Digital Edition


## పాలకుడే పాపం చేస్తే రాష్ట్రానికి అరిష్టం




ప్రజా గొంతుక డెస్క్ సిఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం రాష్ట్ర ప్రజలకు శాపం కావద్దని వేములాడ రాజన్నను మొక్కుకున్నా.. జ్ఞానోదయం చేయాలని వేడుకున్నా అంటూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.ఆయన వేములవాడ రాజన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎంతో భక్తితో ప్రజలు రాజరాజేశ్వర స్వామిని కొలుస్తారు. కోరిన మొక్కులు చెల్లిస్తారన్నారు.పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా అని సిఎం రేవంత్ రెడ్డి రాజన్న మీద ఒట్టు వేసి మాట తప్పారని ఫైర్ అయ్యారు. పాలకుడే పాపం చేస్తే రాష్ట్రానికి అరిష్టమవుతుంది, ప్రజలకు శాపమవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని... పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు.మద్దతు ధర రాక దళారులకుపంటఅమ్ముతున్నారని... పౌరసరఫరాల మంత్రిగాగంగుల కమలాకర్ ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందనిపేర్కొన్నారు.వడ్లకు బోనస్ ఇచ్చాం అనిమహారాష్ట్ర ఎన్నికలలో ప్రచారం చేస్తున్నారనిఆగ్రహించారు. రైతుబంధు ఎగ్గొట్టిండు, యాసంగిపంటకు అయినా ఇచ్చేలా చూడు అని దేవుణ్ణి కోరుకుంటున్నామని అన్నారు.

## అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి



ప్రజా గొంతుక డెస్క్ 151 స్థానాల్లో గెలిపిస్తే ప్రజలకు ఎన్నో మాయమాటలు చెప్పి ఆయన మోసం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను గమనించి ప్రజలు 11 సీట్లే ఇచ్చారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు."జగన్ ను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో గెలిపించిన వారి తరఫున పోరాడాల్సిన బాధ్యత లేదా? ఎన్నికల్లో 11 సీట్లైనా ఇచ్చారు. ఆ కృతజ్ఞతైనా ఉండాలి కదా! మైక్ ఇవ్వరు.. మాట్లాడనివ్వరు అంటూ అసెంబ్లీకి వెళ్లకపోవడం విడ్డూరంగా ఉంది. జగన్ అహంకారం, అజ్ఞానం బయటపడుతోంది. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేవా? దీనికి ఆయన సమాధానం చెప్పాలి. వైకాపా ఎమ్మెల్యేలనూ ఇవే ప్రశ్నలు అడుతున్నాం. సభకు వెళ్లకపోవడమంటే ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? బడ్జెట్ ప్రవేశపెడితే వైకాపా సభ్యులు కనీసం హాజరుకాలేదు. అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలి. అప్పుడుఅప్పుడు ఎన్నికలకు వెళితే ప్రజలే బుద్ధి చెబుతారు"అని షర్మిల అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్ట లేదని షర్మిల అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు దాదాపు రూ. 1.20లక్షల కోట్లు కావాలనే అంచనా ఉండగా.. కనీసం పావు వంతు కూడా కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఇది ప్రజా వంచన బడ్జెట్గా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందన్నారు.

## సువేందు అధికారి కి 'జడ్' కేటగిరి భద్రత



ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ ముఖ్య నేత, పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి భద్రత విషయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ పశ్చిమబెంగాల్ వరకే ఆయనకు 'జడ్' కేటగిరి భద్రత కల్పిస్తుండగా, ఇప్పుడు దేశమంతటికీ ఆ భద్రతను విస్తరించింది. దీంతో ఆయన దేశంలో ఎక్కడికి వెళ్లినా 'జడ్' కేటగిరి భద్రతను కల్పిస్తారు. సువేందు అధికారి ప్రాణాలకు ముప్పు పెరిగిందని ఇంటెలిజెన్స్ బ్యూరో ఇచ్చిన తాజా నివేదిక ఆధారంగా ఎంహెచ్ఎ ఈ నిర్ణయం తీసుకుంది.బీజేపీలో కీలక నేతగా ఉన్న సువేందు అధికారికి గతంలో 'జడ్' కేటగిరి భద్రత ఉన్నప్పటికీ అది పశ్చిమబెంగాల్ వరకే పరిమితం చేశారు. రాష్ట్రం దాటి ఎక్కడకు వెళ్లి న 'వై ప్లస్' కంటే తక్కువ భద్రత ఉండేది. దేశంలోని వీఐపీలకు గరిష్ఠంగా జడ్ కేటగిరి భద్రత కల్పిస్తుంటారు. తాజాగా సువేందుకు కల్పించిన భద్రత ప్రకారం ఆయన వెంట ఆరు నుంచి ఏడుగురు సాయుధ సీఆర్పీఎఫ్ కమెండోలు, ఒక పైలట్ వాహనం, ఎస్కార్ట్ వాహనం ఉంటాయి. ఆయన ప్రయాణాలు, నివాస ప్రాంతాలు, కార్యాలయం, ఇతర కీలక లొకేషన్లను ఈ విస్తృతమైన భద్రత ఉంటుంది. సువేందు అధికారి 2020లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరడంతో ఒక్కసారిగా విస్తృత ప్రచారంలోకి వచ్చారు.పశ్చిమబెంగాల్లో ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి కనిపిస్తుండటం, విపక్ష నాయకులకు ముప్పు ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆయన భద్రతను విస్తరించినట్టు చెబుతున్నారు.

## దాడిలో ఎవరి కుట్ర ఉందో తేలుస్తాం



ప్రజా గొంతుక డెస్క్ పథకం ప్రకారం కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని మంత్రి శ్రీధరాబాబు అన్నారు.పథకం ప్రకారం కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం జరిగిన ఘటనపై మంత్రి మీడియాతో మాట్లాడారు. "రైతులను సభాస్థలికి రాకుండా అడ్డగించారు. రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ ప్రయత్నించారు. కలెక్టర్పై దాడి ఘటనలో కుట్రదారులెవరో విచారణ చేస్తాం. ఉన్నతాధికారులను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై విచారణ జరిపిస్తాం. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ఉపేక్షించం. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించం.అధికారం రాలేదనే ఆక్రోశంతో భారాస కుట్రలు చేస్తోంది. ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టినా అడ్డుకునేందుకు యత్నిస్తోంది. పరిశ్రమలు ఏర్పాటు చేస్తుంటే అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభిప్రాయాలు, సూచనలు తెలియజేశాం. గతంలో భారాస విధానాలు నచ్చకపోతే న్యాయ పోరాటం చేశాం. మేం ఎప్పుడూ ఇలాంటి ఘటనలకు పాల్పడలేదు. పరిశ్రమల విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. ఉన్నతాధికారులపై దాడిలో ఎవరి కుట్ర ఉందో తేలుస్తాం. రాష్ట్ర అభివృద్ధికి ఎవరు అడ్డుపడుతున్నారో తేలుస్తాం" అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## అప్పటి రోజులు మరిచిపోయావా ఖర్గే..

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం వాడీవేడిగా కొనసాగుతోంది. ముఖ్యంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎపిసోడ్ ఆసక్తికరంగా మారింది. మంగళవారం సీఎం యోగి మాట్లాడుతూ.. ఖర్గే చిన్నతనం నాటి ఘటనను గుర్తు చేశారు. సాధువులు, కాషాయం ధరించిన వారు రాజకీయం చేయొద్దని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ధీటుగా బదులిచ్చారు." బ్రిటీష్ హయాంలో, అప్పటి రాజరిక రాష్ట్రం హైదరాబాద్లోని ఒక గ్రామంలో ఖర్గే ఇంటిని ఇస్లామిక్ మిలీషియా దహనం చేయడంతో ఆతడి తల్లి, కుటుంబ సభ్యులు మరణించారు. ఖర్గే తన భావాలను దాచుకుని కాంగ్రెస్ ఓటు బ్యాంక్ కోసం పనిచేస్తున్నారు" అని యోగి అన్నారు. "ఖర్గేకి నాపై కోపం ఉంది. కానీ యోగికి దేశం ముందుంటుంది. మీకు మాత్రం కాంగ్రెస్ని బుజ్జగించడమే ప్రధానం" అని యోగి సంచలన వ్యాఖ్యలు చేశారు."ఖర్గే గ్రామం నిజాం పాలనలోని హైదరాబాద్లో ఉండేది. భారతదేశం బ్రిటీష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు, హిందువులను టార్గెట్ చేసి చంపుతున్న సమయంలో ఖర్గే ఇంటికి నిప్పు పెట్టారు. తన తల్లి, కుటుంబ సభ్యులు చనిపోయారు. ఈ విషయం ఖర్గేకి తెలుసు కానీ ఓట్ల కోసం కుటుంబ త్యాగాన్ని మరిచిపోయారు" అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.



# గుంతలు లేని రోడ్ల కోసం వ్యూహాత్మక ప్రణాళిక



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:12

గత ప్రభుత్వం పదేండ్లు రోడ్లను నిర్లక్ష్యం చేసిందిరాష్ట్ర రహదారులను నిర్మించలేదు, జాతీయ రహదారుల మంజూరీకి ప్రయత్నించలేదుగాలికి దీపంపెట్టి దేవుడా అని మొక్కినట్టు కేసిఆర్ రూలింగ్రహదారుల మరమ్మత్తుల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాం7 లక్షల కోట్ల అప్పులు చేసి దోచుకొని తెలంగాణ ప్రజలపై భారం మోపిన కేసిఆర్కనీసం రోడ్లపై గుంతలుకూడా పూడ్చలేదుఅడ్వాన్స్డ్ టెక్నాలజీ అందిపుచ్చుకోవడానికి అధికారులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారానున్న రోజుల్లో 9 వేల కిలో మీటర్ల మేర రహదారులపై గుంతలు పూడుస్తాం

## రిజిస్ట్రేషన్లు నిలిపేసిన స్థలాలను గృహాలకు వెంటనే రిజిస్ట్రేషన్లు జరిగేవిధంగా చూడాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లో సర్వే నెంబర్ 58-226 వరకు వక్ఫ్ బోర్డు భూములంటూ (41 గుంటలు) రిజిస్ట్రేషన్ అధికారులు దాదాపు 168 సర్వే నెంబర్లు ప్రవేట్ భూములు,బిల్డింగులు నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రిజిస్ట్రేషన్లు కావడం లేదు. ప్రవేట్ భూములపై వక్ఫ్ బోర్డు పెత్తనం ఏమిటి? తక్షణమే తిరిగి రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని చింతల్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడమే కాకుండా,కుత్బుల్లాపూర్ సర్వే నెంబర్ 58 నుండి 226 వరకు ప్రవేట్ భూములు బిల్డింగులు నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని లేని యెడల వచ్చే ఆదివారం ఉదయం 8 గంటలకు పద్మా నగర్ రింగ్ రోడ్ నుంచి పాదయాత్ర ఉంటుందని ప్రజలందరూ పాల్గొని మన సమస్యను మనమే పరిష్కరించుకుందామన్నారు.

## అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము

బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పరిగి బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్,జెసి లింగ్య నాయక్ మరియు అధికారులపై జరిగిన అల్లరిమోకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.నిన్న దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టర్ గ్రామ శివారు రెండు కిలోమీటర్ల దూరంలో టీజీ ఐఐసీ సెజ్జ్ భూ సేకరణలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభిప్రాయం తీసుకుంటూ ఉండగా అక్కడే ఉన్న గ్రామస్తులు కొంతమంది అల్లరి మూకలు ముందస్తు ప్రణాళికతో గ్రామానికి తీసుకెళ్లి ఎలాంటి అభిప్రాయ సేకరణ జరగకుండా అధికారులపై మరియు సిబ్బందిపై దాడి చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు. స్వయంగా కలెక్టర్ రైతులతో ముఖాముఖి అభిప్రాయ సేకరణ చేస్తుండగా కొంతమంది అల్లరి మొక్కలు వచ్చి ముందస్తు ప్రణాళికతో దాడి చేశారు.దీనిని బట్టి అక్కడ ఎస్సీ,ఎస్టీ రైతులు కొంతమంది బీద రైతులు అక్కడ ఉన్నారు. కాబట్టి పై కుట్రలో భాగస్వామ్యం లేనివారిపై ఎలాంటి కేసులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరినారు.

## మానవత్వం చాటుకున్న - హాలియా లైట్ మోటార్ వెహికల్స్ యూనియన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా నవంబర్:12




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీకి చెందిన గుర్కా బహదుర్ ముకుందాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికీ హాలియా లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ %ఽ% ఒనర్స్ యూనియన్ సభ్యుల సహకారం తో 25,300/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి, అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవరం నరేందర్ రావు, బొంగరాల యేసురాజు, మైనంపాటి సంతోష్ రెడ్డి, తొకల శివ, మధు నాయుడు, పెరిక సురేష్, అశోక్ చారి, శోభన్, నరేష్, కోటి,రాజు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వారిని దర్శించుకున్న పోలీసు అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాచలం.శ్రీ సీతారామచంద్ర స్వామివారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్.ఐ.పీ.ఎస్.శివ రెడ్డి.డీ.జీ ఇంటిలిజెన్స్,విక్రమ్ ఠాకూర్ ఐపిఎస్ అడిషనల్ డీజీ, ఐ.బి రుత్విక్ రుద్ర ఐపిఎస్, ఐ.బి.స్పెషల్ డైరెక్టర్, శ్రీమతి చారుసినహా, ఐపీఎస్, సిఆర్పిఎఫ్ సదరన్ సెక్టర్ హైదరాబాద్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజిల్లాఎస్పీ రోహిత్ రాజు, ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ భూపాల్ పల్లి జిల్లా ఎస్పీ కారే కిరణ్ ప్రభాకర్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి.సీతారామచంద్ర స్వామి నీ తదితరులు దర్శించుకున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన చింతల వెంకటరామ్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 12:




మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన తంబల్లి అంజమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజా సేవకులు శివంపేట మండల పాక్స్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం తెలియజేస్తూ వారికి ఆర్థిక సాయం 5,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయలి సత్యనారాయణ, మండల మాజీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భూమలింగం (మురళి ), చెల్లి శేఖర్, ప్రశాంత్ ,సత్తి ,బ్యాగారి నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేరూరు శివాలయంలోహాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతుల ఆశీర్వాదం మరియు సన్మాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:12



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు దేవస్థానం చైర్మన్, రిక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో. హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి సులోచన దంపతులను శివాలయంలో ఆశీర్వాదం మరియు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ శ్రీమతి 'ఇలా త్రిపాటి' ఆధ్వర్యంలో కుటుంబ సర్వే పర్యవేక్షణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా :నవంబర్: 12



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే పురపాలక సంఘం హాలియా . దీనిలో భాగంగా ఇట్టి సర్వే పర్యవేక్షణ నిమిత్తమై జిల్లా కలెక్టర్ శ్రీమతి 'ఇలా త్రిపాటి' వారి వెంట మున్సిపల్ కమిషనర్,యం రామదుర్గా రెడ్డి అనుముల మండల డి టీ ,ఎంపీడీవో, ఎంఈఓ ,తో పాల్గొని సర్వేను పర్యవేక్షించడం జరిగింది.

## మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని పలు రైసు మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లను


పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ: నవంబర్ :12



రైతులకు కొనుగోళ్ల విషయంలో సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పి...రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు...రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు విషయంలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు

# గ్రామ సింహాల నుండి కాపాడండి..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో రోజురోజుకీ కుక్కల (గ్రామ సింహాల) బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ప్రతి కాలనీలో సుమారు 100 కుక్కలకు పైగా స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతిరోజు కుక్క కాట్లతో హాస్పటల్లో అనేకమంది వైద్యం పొందుతున్నారు. కుక్క కరవడం ఒక ఎత్తు అయితే కరిసిన తర్వాత హాస్పిటల్ చుట్టూ తిరగడం ఇంజక్షన్లు వేయించుకోవడం నరకప్రాయంగా మారుతుంది. బడి పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు ఈ గ్రామ సింహాల నుండి ప్రజలను రక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుపేద కుటుంబానికి

## ఆసరాగా నిలిచిన ఎమ్మెల్యే డా.తెల్లం.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్-నెల్లిపాక మండల పరిధిలోని చోడవరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలోని భార్యాభర్తలిద్దరూ క్యాన్సర్'తో బాధపడుతూ ఎమ్మెల్యే ని సంప్రదించి సాయంకోసం విన్నవించుకోగా తక్షణ సాయంక్రింద కొంత నగదును ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు"అలాగేభద్రాచలం మండలం ఆర్కే షాపింగ్'మాల్ యజమాని దొడ్డిపట్ల కోటేశ్వరరావు సైతం రూ?? 3000/-లను అందజేశారు.ఈ కార్యక్రమంలో.మండల నాయకులు రత్నం రమాకాంత్..భీమవరం వెంకటరెడ్డి ఉబ్బ వేణు-నాగేంద్ర పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు గ్రాసం వితరణ



ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్

పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ లోని పెరిగిద్దఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర గల శ్రీ ధర్మశాస్త్ర గోశాలలోని గోమాతల గ్రాసం నిమిత్తం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామస్తులైన కాసం.అంజనేయులు పుట్టినరోజు సందర్భంగా వారి మేన అల్లుళ్లు గుండం రాహుల్, గుండం రోహిత్ లు 2016 రూపాయల విలువ గల గ్రాసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాత ఆంజనేయులు మాట్లాడుతూ, నా పుట్టినరోజు సందర్భంగా మా మేనల్లుళ్లు ఒక మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని మా కుటుంబంలో జరిగే ప్రతి శుభకార్యాలకు వృధా ఖర్చు చేయకుండా గోశాలకు తమ వంతు సాయం అందజేస్తామని ఈ అవకాశం కల్పించిన శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గోశాల ఫౌండేషన్ సభ్యులు దాత గోమాత ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లుండి లహూజీ సాళ్వే గారి 230వ జయంతి

లాహూజీ దేశానికి చేసిన సేవలను ఒకసారి స్మరిస్తూ రాసిన వ్యాసం. నిజమైన స్వేచ్ఛావాది తొలి స్వాతంత్ర్య సమరయోధుడు స్వాతంత్ర్యాన్ని సంకల్పించిన మొదటి భారతీయుడు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- 'రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దివస్ ' గా లహూజీ సాళ్వే జయంతి !





లహుజి రఘోజీ సాళ్వే ప్రస్తుత మహారాష్ట్ర లోని పూణే సమీపంలోని ' పేత్ ' అను గ్రామంలో విఠాబాయి - రఘోజీ సాళ్వే మాంగ్ దంపతులకు నవంబర్ 14, 1794 రోజున జన్మించారు.. వారసత్వంగా, తండ్రి నుంచి లహుజి అన్ని రకాల యుద్ధ కళల యందు ప్రావీణ్యం పొందాడు. మాతృభూమి కోసం పోరాటం :గొప్ప యోధుడైన లహుజి తండ్రి మరాఠా రాజ్యానికి చెందిన శికార్ ఖానా కు ఆధిపతి. 05.11.1817 రోజున ఖడికి వద్ద మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధం ప్రారంభం కాగా, తన తండ్రికి సహాయంగా లహుజి ఆ యుద్ధంలో పాల్గొని, తండ్రికి తగ్గ తనయుడులాగా అత్యంత ధైర్యసాహసాలతో రణభూమిలో తన పరాక్రమాన్ని ప్రదర్శించాడు.బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారి చేతిలో మరాఠా సైన్యం ఓడిపోవడం మరియు మాతృభూమి రక్షణకై పన్నెండు రోజులపాటు బ్రిటిష్ సైనికులతో వీరోచితంగా పోరాటం చేసిన తండ్రి, కళ్ళ ముందే అమరవీరుడు కావడం చూసిన లహుజి, రణభూమిలో తండ్రికి నివాళి అర్పిస్తూ " మరెల్ తర్ దేశా శాటి, జగేల్ తర్ దేశా శాటి ' ( అనగా దేశ స్వాతంత్ర్యం కోసం వీరమరణమో లేదా ప్రాణం ఉన్నంతవరకు దేశం కోసమే జీవించడం ) అనే విప్లవాత్మకమైన ప్రతిజ్ఞ చేసి, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీని ఓడించడానికి మరియు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడే విప్లవ సైన్యమును సృష్టించాలని దృఢ నిర్ణయాన్ని తీసుకున్నాడు. 1822 సంవత్సరంలో నానా రాస్తే సర్దార్ సహకారంతో పుణెలోని 'రాస్తాపేత్'లో ఒక వ్యాయామశాల (అఖాడా) ప్రారంభించాడు. ఇది దేశంలోనే మొట్టమొదటి యుద్ధనైపుణ్య శిక్షణ కేంద్రం. ఈ శిక్షణ కేంద్రంలో లహుజి తనకు వారసత్వంగా లభించిన అన్నిరకాల యుద్ధకళలను యువకులకు నేర్పిస్తూ, వేల మంది స్వాతంత్ర్య పోరాట వీరులను తయారుచేశాడు. మహాత్మా జ్యోతిబా ఫూలే , క్రాంతి భౌ ఖరే, ఉమాజీ నాయక్, క్రాంతివిర్ నానా దర్బరే, వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే , బాల గంగాధర్ తిలక్ , గోపాల్ గణేష్ అగార్కర్ , చాపేకర్ బంధువులు, సదాశివరావు గోవాండే, నానా మొరాజి మొదలగు వారు లహుజి శిష్యులే. లహుజికి అతంత్య ప్రియులు మరియు కళ్ళులాంటి వారు మాత్రం మహాత్మా జ్యోతిబా ఫూలే మరియు వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే అని చెప్పవచ్చును. అంతేకాకుండా అతను 1857 లో జరిగిన తొలి స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నాడు. మంచి సమాజం కోసం పోరాటం :తన పరాక్రమ శక్తిసామర్థ్యాలతో 1848 సంవత్సరంలోనే పూణే యందు అందరికి వివక్షలేని మంచి త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాడు. పూణేలో 25.12.1847 రోజున జరిగిన విద్యా సదస్సుకు ఆధ్యక్షత వహిస్తూ, మహాత్మా జ్యోతిబా ఫూలే ఆధ్వర్యంలో బాలికల విద్యకై ప్రాధాన్యతనిస్తూ, బాలికల పాఠశాలలు స్థాపించాలని తీర్మానించాడు. దేశంలోనే ప్రపథముగా సావిత్రిబాయి ఫూలే మరియు ఫాతిమా షేక్ మహిళా ఉపాధ్యాయులుగా బాలికల కోసం మొదటి పాఠశాలను 01-01-1848 రోజున భిడేవాడలో ఏర్పాటుచేయగా, ఇది నచ్చని వారు, మహాత్మా జ్యోతిబాఫూలే దంపతులపైన మరియు ఫాతిమా షేక్ పైన దాడులకు దిగుతున్నారని తెలుసుకొన్న లహుజి పూణే లో దండోరా వేయించి ఇక నుంచి వీరికి చీమ కుట్టిన మీకు పుట్టగతులు ఉండవని హెచ్చరించాడు. అంతే కాకుండా చదువుకోవడానికి వచ్చే విద్యార్థులతో పాటు, బాలిక పాఠశాలలకు కూడా తాను రక్షణకవచంగా నిలబడ్డాడు. అప్పటి నుంచి జ్యోతిబా ఫూలే దంపతులతో పాటు ఫాతిమా షేక్ మరియు ఉస్మాన్ షేక్ అను అన్నాచెల్లెళ్లు కూడా తమ సంఘ సేవలను విజయవంతంగా నిర్వహించుకోగల్గారు. వేల మంది స్వాతంత్ర్య పోరాట వీరులను తయారుచేసిన, లహుజికి తన ప్రియ శిష్యుడు వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే ను బ్రిటిష్ వారు ఖైదు (20.07.1879) చేశారనే సమాచారం అందగా, దిగులుతో 17.02.1881 న 87 సంవత్సరాల వయస్సులో స్వర్గవాసులు కావడం జరిగింది. వీరి సమాధి ప్రస్తుతం పుణెలోని 'సంగం వాడి' వద్ద కలదు. ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం లహుజి గారి సమాధి పరిరక్షణ భాధ్యతలు తీసుకున్నది.. లహుజి గారిని అందరు ప్రేమతో ఆద్యా క్రాంతివీర్, ధర్మవీర్, క్రాంతి గురు, 'లహుజిబువా మాంగ్' మరియు 'వస్తాద్' అనే వివిధ పేర్లతో పిలిచేవారు. భారతదేశం యొక్క చరిత్ర గతిని మార్చిన మహాపురుషులలో ఆగ్రగణ్యుడుగా గుర్తింపుపొందాల్సిన లహుజి, ఆ గుర్తింపు పొందలేకపోయా డు. స్వాతంత్ర్యం సాధించాలి అనే సంకల్పాన్ని మొదటగా సంకల్పించి, 'దేశ స్వాతంత్ర్యం కోసం వీరమరణమో లేదా ప్రాణం ఉన్నంతవరకు దేశం కోసమే జీవించడమో' అను ప్రతిజ్ఞకు కట్టుబడి, వివాహం చేసుకోకుండా జీవితాన్నంతా దేశ సేవకై అంకితం చేసిన ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు అయిన లహుజి సాళ్వే జన్మదినోత్సవం అయిన నవంబర్ 14వ తేదీని 'రాష్ట్రీయ స్వతంత్ర సంకల్ప దివస్' గా ప్రకటించి, స్వాతంత్ర్య దినోత్సవం రోజున వివిధ మహనీయులతో పాటుగా ఇతని ప్రతిమకు కూడా సరైన స్థానం ఇస్తూ, గౌరవం ఇవ్వడమే మనం ఆ మహాపురుషునికి అందించే నిజమైన నివాళి. వ్యాసకర్త:- గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్,రాష్ట్ర అధ్యక్షులు, మాంగ్ సమాజ్ తెలంగాణ మొబైల్ నంబర్ :- 8106549807

# బాసర ట్రిపుల్ ఐటి లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి కుటుంబానికి న్యాయం చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బండి రాజశేఖర్, ప్రవీణ్ మాట్లాడుతూ, నిర్మల్ %-% బాసర ట్రిపుల్ ఐటిలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్నా యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని , సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణ రహితంగా దాడి చేయడం ఎంతో బాధకరం. ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు. ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ , ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీ లో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి, విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి, లేదంటే బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఏబీవీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వినయ్, నాయకులు మెరుగు సిద్దార్థ, గణేష్, ఆశిష్, సంజయ్, వంశీ సాయి, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-2026.తెలుగు దేశం పార్టీ అంటే తెలుగు జాతి ప్రగతి,తెలుగువారి భవిష్యత్తు . అటువంటి చారిత్రాత్మక పార్టీలో చేరేందుకు ఎదురు చూస్తున్న మీకోసం సభ్యత్వ నమోదు కార్యక్రమమం-2024 ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ బడుగు లక్ష్మయ్య గారి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ బక్కిని నర్సింహులు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు,శ్రీ నన్నూరి నర్సిరెడ్డి టిటిడి బోర్డు మెంబర్,శ్రీ కుందరపు కృష్ణమాచారి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో శ్రీ భక్కని నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం అభినందనియం. తెలుగుదేశం కార్యకర్తకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది తెలుగుదేశం పార్టీనీ ఎన్టీఆర్ 1982లో స్థాపించి తెలుగుదేశ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి ఘనత ఎన్టీఆర్కి దక్కింది. కావున సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేసి ఈ మునుగోడు నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవాలని కోరినారు. టీటీడీ బోర్డు మెంబర్ శ్రీ నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ చేసిన కార్యకర్తగా గుర్తింపునిస్తూ చంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షులు వారి చలవతో నాకు తిరుమల తిరుపతి బోర్డు సభ్యునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలిపినారు. పార్టీ నియమావళి ప్రకారం తెలుగుదేశం పార్టీలో రెండు సంవత్సరాలకు ఒకసారి నమోదు కార్యక్రమం ఉంటుంది అందులోనే భాగంగా ఈరోజు చౌటుప్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నమోదు కార్యక్రమం ప్రారంభమైనది. భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ కుందారపు కృష్ణమాచారి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యులు ఎండి షరీఫ్, మోగుదాల పార్వతమ్మ, వీరమల్ల అశోక్ గౌడ్, అవ్వారి సుబ్బారావు, గడ్డం కృష్ణయ్య, పుప్పాల యాదయ్య, వర్కాల వెంకటేశం గౌడ్. చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మరగోని అశోక్ గౌడ్,పాశం రఘుపతి, గుమ్మడి అంజిరెడ్డి, యాట వెంకటేశం, సిలివేరు రాజు, తడక కోటేష్, ముత్యాల పాపిరెడ్డి, బోసి నరసింహ, గుర్రం నరసింహ, గోగినేని కృష్ణ తేజ, గోశిక పాండు, తిగుళ్ల ఐలయ్య, ఆకుల శంకరయ్య,ఎండి పాషా,జాజుల శ్రీను,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ కళాశాల,పాఠశాలలో అధ్యాపకుల కొరత

విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలిగిస్తే తిరుగుబాటు తప్పదు

గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన విద్యార్థి సంఘం ప్రాంతీయ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కేజీబీవీ కళాశాల,పాఠశాలలలో అధ్యాపకుల కొరత చాలావరకు ఉంది కావున విద్యాధికారులు స్పందించి వెంటనే వివిధ కళాశాల, పాఠశాలలో అధ్యాపకులను నియమించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పదవ తరగతి మరియు కళాశాల విద్యార్థులకు ముఖ్యంగా విద్యా బోధన చేసే అధ్యాపకులు లేకపోవడం బాధాకరమని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న విద్యాధికారులు పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసం అని హెద్దెవా చేశారు. ఈ విషయం పైన వెంటనే విద్యాధికారులు స్పందించి అతి త్వరలో అధ్యాపకులను నియమించాలని అన్నారు. లేనియెడల గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయంతో పాటు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి,నిరాహార దీక్ష చేయడానికి కూడా సైతం వెనుకాడబోమని విద్యార్థులతో కలిసి ధర్నాలు నిర్వహిస్థామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్,పరిగి మండల అధ్యక్షులు అనిల్ నాయక్,గిరిజన విద్యార్థి సంఘం సభ్యులు గోపాల్ నాయక్,రాజు నాయక్,తేజ తదితరులు ఉన్నారు.

# రైతుల దగ్గర తీసుకున్న భూమికి భూమి ఇవ్వండి ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎమ్మెల్యే

ఫ్యూచర్ సిటీకి 300 ఫీట్ల రోడ్డు అవసరమా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 12 చిక్కిరి శ్రీకాంత్



రోమ్ నగరం తగలబడి పోతుంటే రోమ్ చక్రవర్తి ఫిడెల్ వాయిస్తున్నట్టుంది రేవంత్ పరిపాలన మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు భూములు కోల్పోతున్న రైతులతో సమావేశమైన మన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు. సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ :- అగర్మియాగుడా, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర ఫ్యూచర్ సిటీకి మూడువందల ఫీట్ల రోడ్డు కోసం అక్రమంగా రైతుల దగ్గర భూమిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ ఒక గంట మీ అధికారులతో కూర్చుని ఆలోచించండి నిజానికి ఈ రోడ్డు అవసరమా? అటుపక్క సాగర్ రోడ్డు, ఇటుపక్క శ్రీశైలం రోడ్డు, మధ్యలో రోడ్డు అవసరమా కావలసి ఉంటే తిమ్మాపూర్ రోడ్డు ఉండగా ఈ రోడ్డు దేనికి ఉపయోగం రైతులను వేధించడానికే కదా. ఇక్కడి భూమి ఖరీదు సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల ఖరీదు ఉంటుంది కానీ మీరు ఇచ్చేది 19 లక్షలు ఇది మీకు న్యాయమా ముఖ్యంగా ఈ రోడ్డు అవసరమా ఎవరి కోసం వేస్తున్నారు చెప్పాలంటే ఏ రైతు దగ్గర ఎంత భూమి తీసుకున్నారో వారికి అంత భూమిని ఇవ్వండి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సొంత నియోజకవర్గ రైతులకే న్యాయం చేయని వారు తెలంగాణ రాష్ట్రంలోని అందరి రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన పోరాడుతామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ బాధిత రైతులు మరియు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగులు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి...



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నల్లగొండ నవంబర్:12

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల (మం) హలియ మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగులు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి.మరియు హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీ ఆర్ ఎస్ సాధించిన రాష్ట్ర అభివృద్ధిని పది నెలల్లోనే నాశనం చేసింది కాంగ్రెస్. కొప్పుల ఈశ్వర్.

### ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరు కంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోకొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,మోసపూరితమైన హామీలు ఇచ్చి 11 నెలల పాలించి కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని,పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ సాధించిన రాష్ట్ర అభివృద్ధిని పది నెలల్లోనే నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని,పాలన పక్కకు పెట్టి కక్ష సాదింపులు చేస్తుందని,ఏం చేశారని విజయోత్సవాలో ప్రజలకు చెప్పాలి,ఆరు గారంటిలు, 420 హామీల్లో ఏది పూర్తిగా నెరవేర్చారో ప్రజలకు చెప్పి సంబురాలు చేసుకోవాలని,కె సి ఆర్ పాలనలో వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచింది,కాంగ్రెస్ ఇస్తానన్న రైతు భరోసా ఏమైంది?, రుణ మాఫీ పూర్తయిందా?మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరాయా?వృద్దులకు కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఫించన్లు ఇస్తున్నారా?హైడ్రా పేరుతో వేల మందిని రోడ్డున పడేసారు,సన్న వడ్లకు బోనస్ ఏమైంది,రైతులు కల్లాల వద్ద ఎదురుచూస్తూ పడికాపులు కాస్తున్నారు,దళితులకు రెండో విడత దళితబంధు ఇవ్వనందుకా? సంబురాలు చేసుకుంటున్నారు,గురుకులాల్లో 37 మంది విద్యార్థులు చనిపోయినందుకా?చేనేత కార్మికుల ఆత్మహత్యలు మళ్ళీ ప్రారంభం అయినందుకా?కేసీఆర్ ను తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి,సంబురాలు ఎందుకు జరుపుతున్నారో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి అన్నారు.ముఖ్య మంత్రి పదవిలో వుండి బూతులు మాట్లాడే వ్యక్తిని ఇంతవరకు చూడలేదని,ముఖ్య మంత్రి పదవికి కళంకం తెచ్చిన ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి,ముఖ్య మంత్రి సొంత ఇలాకాలో కలక్టర్ పై దాడి జరిగిందంటే ప్రభుత్వం వైఫల్యమే,పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగ వ్యవహరిస్తున్నారని,ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నడు చూడలేదు,కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు విరక్తి వచ్చిందని,ముఖ్య మంత్రి సొంత ఇలాకాలో కలెక్టర్ ను తరిమికొట్టారు,దేశ చరిత్రలో కలెక్టర్ మీద దాడి ఎన్నడు చూడలేదు,కలెక్టర్ పై దాడి పట్ల ప్రభుత్వానికి సిగ్గు రావాలి.కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు ఉర్లల్లో తిరగనివ్వరని అన్నారు.కోరు కంటి చందర్ మాట్లాడుతూ,హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ విజయోత్సవాలను బీ ఆర్ ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుంది,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని,రామగుండంలో చిరు వ్యాపారులకు రోడ్డున పడేసిందని అన్నారు.పుట్ట మధు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకుంటామనడం సిగ్గుచేటని,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి కట్టడాలు కులగొట్టడమే పాలనగా పాలిస్తున్నాడని, కొడంగల్ లో కలెక్టర్ పై దాడి దారుణం,ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తూ పాలిస్తున్నారని,కాంగ్రెస్ నాయకులను నిలదీస్తే తప్ప హామీలు అమలుకావని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,కేవలం అధికారం వస్తే చాలు అన్నట్టుగా అమలు కానీ హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క హామీ పూర్తిగా అమలు కాలేదని,ధాన్యం కొలుగోళ్ళు కాక ప్రతి గ్రామంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వృద్దులకు, ఎవరికి హామీలు అమలు చేయలేదనిఇచ్చిన హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు చేసుకోవడం ఏంటి?రాష్ట్రం ఆర్థికంగా, అన్ని రకాలుగా దివాల తీసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్, రామగుండం నియోజకవర్గ మతం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బుడిగపాక మల్లమ్మకు నివాళు లర్పించిన పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలంలోని చింతగూడెం గ్రామపంచాయతీకి చెందిన బుడిగపాక మల్లమ్మ దశదిన కర్మ సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి చింతగూడెంలోని వారి నివాసానికి వెళ్లి బుడిగపాక మల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె కుమారులు వెంకటయ్య,అశోక్,రామకృష్ణ లను పరామర్శించి ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో అమరవాది ఇస్తారి,గిరి సతీష్, గిరి వెంకటయ్య,ముక్కామల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ఐటీలో ఎబివిపి నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ అమానుషం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :12

ఇటీవల బాసర ట్రిపుల్ఐటీలో చదువుతున్న స్వాతి ప్రియ అనే విద్యార్థిని సూసైడ్ చేస్కోవడం జరిగింది. ఆమె కుటుంబానికి తగిన న్యాయం జరగాలని ఎబివిపి నాయకులు శాంతియుతంగా ఆందోళన చేశారు. శాంతియుతంగా జరుగుతున్న అందోళంపై పోలీసులు లాటిచార్జి చేయగా ఎబివిపి నాయకులకు తీవ్రగాయాలు అయ్యాయి.ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నా. పాల్తి శంకర్ నాయక్ బీజేపీ నాయకులునాగార్జున సాగర్ నీయోజకవర్గం

# క్రీడా రంగానికి కేంద్రంగా

## కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి చేయాలి



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ లో మంగళవారం రోజున గాజులరామారం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న క్రీడా మైదాన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి క్రీడలు అంటే కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ అంటే క్రీడలు అనే విధంగా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ క్రిష్టప్ప, డిఈ రూపా దేవి, ఏఈ కళ్యాణ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, బోయినీ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 12:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని సికిందలాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం యొక్క 7 నెలల హుండీల లెక్కింపు జరిగింది. జిల్లా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,కార్యనిర్వాహణాధికారి శశిధర్, జూనియర్ సహాయకుడు ఎస్. నరసింహారెడ్డిల 1,37,076 రూపాయలు రూపాయల వచ్చినవి అని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు మరియు గ్రామస్తులు సమక్షంలో ఉండి లెక్కింపు జరిగింది.

## శిథిలావస్థలో ఉన్న సూపర్ బజార్ ను పెట్రోల్ బంక్ మరియు బ్యాంక్, ప్రారంభించాలి



మెమరాండం ఇచ్చిన వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్
ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )నవంబర్ 12

/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) ఏరియాలోని జి.ఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ షాలేమ్ రాజు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వీకే-7 మైన్ ఓ.సి.పి, త్వరగా ప్రారంభించాలని,అలాగే సత్తుపల్లి లో మరియు రామవరం లో ఉన్న సమస్యలపై ఐ ఎన్ టి యు సి నాయకులతో కలిసి 2024 నవంబర్ 11 మంగళవారం మెమొరండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా రామవరం లో శిథిలావస్థలో ఉన్న సూపర్ బజార్ ను నేలమట్టం చేసి దుకాణాల సముదాయాన్ని మరియు బ్యాంకు,సూపర్ బజార్ ను నిర్మించ వలసిందిగా అలాగే పెట్రోల్ బంకును కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరిగింది, రామవరం పరిసర ప్రాంతాలలో ఉంటున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు మరియు సింగరేణి సంస్థ మీద ఆధారపడి ఉన్న ఇతర కుటుంబాలు బ్యాంకుకు పోవాలంటే కొత్తగూడెం లేదా రుద్రంపూర్ వెళ్లాల్సి వస్తుంది, రామవరం లోని వ్యాపారులు మరియు చిరు వ్యాపారస్తులు ఇబ్బందు లకు గురవుతున్నారు,ఏ వస్తువు కావాలన్నా కొత్తగూడెం వెళ్లి కొనుక్కోవాల్సిన అవసరం వస్తున్నదని వారు ఎన్నోసార్లు ఇబ్బంది పడడం జరుగుతుంది, రామవరం నందు వ్యాపారం లేక వ్యాపారస్తులు ఇబ్బంది గురవుతున్నారు, కావున బ్యాంకు మరియు షాపింగ్ కాంప్లెక్స్,సూపర్ బజార్ వచ్చినచో రామవరం పూర్వపు వైభవాన్ని తీసుకు రాగలరని కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి ద్వారా వారిని కోరడం జరిగింది, అభ్యర్థనకు జిఎం సానుకూలంగా స్పందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శిలు యం.డి. సత్తార్ పాషా,శనిగరపు కుమార్,సి హెచ్ సాగర్, బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య,నాయకులు గౌస్,రమాకాంత్, ఈశ్వర్, మహేష్,మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# అధికారులపై దాడి చేయడం సిగ్గుచేటు

మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్,జెసి లింగ్య నాయక్ మరియు అధికారులపై జరిగిన అల్లరిమోకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.నిన్న దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో కలెక్టర్ గ్రామ శివారు రెండు కిలోమీటర్ల దూరంలో టీజీ ఐఐసీ సెజ్జ్ భూ సేకరణలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభిప్రాయం తీసుకుంటూ ఉండగా అక్కడే ఉన్న గ్రామస్తులు కొంతమంది అల్లరి మూకలు ముందస్తు ప్రణాళికతో గ్రామానికి తీసుకెళ్లి ఎలాంటి అభిప్రాయ సేకరణ జరగకుండా అధికారులపై మరియు సిబ్బందిపై దాడి చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు. స్వయంగా కలెక్టర్ రైతులతో ముఖాముఖి అభిప్రాయ సేకరణ చేస్తుండగా కొంతమంది అల్లరి మొక్కలు వచ్చి ముందస్తు ప్రణాళికతో దాడి చేశారు.దీనిని బట్టి అక్కడ ఎస్సీ,ఎస్టీ రైతులు కొంతమంది బీద రైతులు అక్కడ ఉన్నారు. కాబట్టి పై కుట్రలో భాగస్వామ్యం లేనివారిపై ఎలాంటి కేసులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరినారు.

# రాష్ట్రస్థాయిలో జయకేతనం...



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:12

ఈనెల 8,9,10 తేదీలలో నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా నిర్మల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలలో స్థానిక హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. ఇందులో బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించగా బాలుర జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది . బాలికల జట్టుకు బి కీర్తన,ఎండి సభానూర్, జె సుప్లవి రాజ్,ఎస్ కే రిజ్వానా,బి కరుణ,పి మహేశ్వరి, ఆర్ సింధు,బి పూజ, ఎస్కె మెహెక్, జే దీక్షిత లు ప్రాతినిధ్యం వహించగా బాలుర జట్టుకు పి వెంకట సాయి,పృధ్విరాజ్, నిఖిలేష్, మోహన్ స్వరూప్, నజీబ్, పవన్ కుమార్, లు ప్రాతినిధ్యం వహించారు. వీరిని నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ వారు అదేవిధంగా సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి, పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఆవుల రాజురెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 12:



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నానమ్మ రెండు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. మంగళవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి రాజిరెడ్డి స్వగృహం మాసాయిపేట్ లో ఆవుల రాజిరెడ్డి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మధుసూదన్ రెడ్డి, నాగరాజు, మాజీ ఎంపీటీసీ శీను నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహులు తదితరులు ఉన్నారు.

## టి యు ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కానుగు శేఖర్ నియామకం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కానుగు శేఖర్ ముదిరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామకం చేసినారు. కానుగు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఫోరం యాదద్రి జిల్లా అధ్యక్షులు బాలయ్య కు మరియు ఫోరం పెద్దలకు ,నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో ఉద్యోగాలు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద.
ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో స్టెనో/టైపిస్ట్- 1,రికార్డు అసిస్టెంట్ -1, ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 13-11-2024 వ తేదీ నుంచి 23-11-2024 వ తేదీ వరకు దరఖాస్తును నేరుగా రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ కోర్టు సముదాయంలో అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు,స్టెనో టైపిస్ట్ పోస్ట్ కు18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ ,ఎస్టీ,బి సి డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 12 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. గుర్తింపు పొందిన విద్యాలయం నుంచి డిగ్రీ కలిగి ఉండి, ఇంగ్లీష్ షాట్ హాండ్ లో 120 %ష.జూ.ఎ% స్పీడ్ లేదా ఇంగ్లీష్ హయ్యర్ గ్రేట్ టైపు రైటింగ్ లో 45 %ష.జూ.ఎ% స్పీడ్ కలిగిన వారు అర్హులన్నారు,రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని ,18 సంవత్సరాల వయసు నుంచి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, వయసు సలింపు పై విధంగా అర్హులవుతారు అన్నారు. వచ్చిన దరఖాస్తుల (స్కూటీని అనంతరం ఈనెల 30న హాల్ టికెట్లు అందజేస్తారని,7-12-2024 రోజున రాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారం తో పాటు ఓసి, బీసీ అభ్యర్థులు 800 రూపాయలతో డీడిని, ఎస్సీ ఎస్టీ కేటగిరి అభ్యర్థులు 400 రూపాయల డిడిని

" ద సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్"(%ష్ట్రవ ంవఎతీష్మితీఎ ఎఱర్‌తీఅష్ శ్రీవస్త్రుశ్రీ ంవతీజఱఎవం ఖబ్ష్ట్రశీతీఱఎ వీవఖుఐ%) పేరుమీద పంపాలన్నారు. మరిన్ని వివరాల కోసం (%ష్ట్రజూం://ఎవఖుఐ.ఎఎశీబతీం.స్త్రశీజ.ఱఅ%/) సంప్రదించాలన్నారు.

## ఆదిమహా విష్ణు దేవాలయంలో ఏకాదశి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీ ఆదిమహవిష్ణు దేవాలయం లో ప్రతి ఏకాదశి కి స్వామివారి కి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించడం జరుగుతుంది. మంగళ వారం రోజున కార్తీక దామోదరా ఏకాదశి (కార్తీకమాసం )సందర్భంగా స్వామివారి పంచామృత అభిషేకము మరియు సుదర్శన నరసింహ హెూమము మరియు స్వామివారి ప్రత్యేక పూజలు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అలాగే తీర్థప్రసాదాలు స్వీకరించారు.పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు, పూజారులు,గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జిల్లా అధికారులపై దాడి బాధాకరం

అధికారులపై దాడిని ఖండిస్తున్నాం
జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల గ్రామంలో ప్రజా సమస్యల కొరకు వెళ్లి పరిష్కరించె తరుణంలో కొంతమంది ప్రతి పక్షం దుండగులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు అధికారులపై దాడికి పాల్పడి కుట్రచేయడం సిగ్గుచేటని హెచ్చరించారు.ప్రజా అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై ముందుగానే కావాలని దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేసినారు.

## ఆలోచన విధానంలో మార్పు వస్తే విజయం మీదే






బుద్వేల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో కెఎల్ఆర్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 12 చిక్కిరి శ్రీకాంత్

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పినట్టు కలలు కనండి వాటిని సాకారం చేసుకోనే దిశగా విద్యార్థులు కష్టపడాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా బుద్వేల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులతో మమేకం అయ్యారు. కెఎల్ఆర్ ట్రస్టు నిర్వహించే లీడ్ ఇండియా ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉన్నతమైన లక్ష్యాలతో కష్టపడి చదివితే తప్పకుండా విజయం వరిస్తుందన్నారు.పేదరికం పోవాలన్నా... గొప్ప వ్యక్తులుగా కావాలన్నా.... చదువు ఒక్కటే మార్గం అన్నారు కిచ్చెన్న.నలుగురికీ ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని విద్యార్థులకు కెఎల్ఆర్ సూచించారు.

## పకడ్బందీగా సమగ్ర ఇంటింటి సర్వే.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 12 :

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల,ఏదుల్లాపూర్ గ్రామాలల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే పరిశీలనకు మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్, మరియు మండల ఎంపీఓ తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## కులగణ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 12 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం అగర్మియా గుడాలో చేపడుతున్న కూలగన సర్వేని, అట్టి ఫారం లో ఉన్న ప్రశ్నలని పరిశీలించిన మన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి అవసరంలేని ప్రశ్నలకు సమాధానాలు చెప్పనవసరం లేదని ఎలాంటి ప్రూఫ్ లు కూడా చూపించవద్దని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.వీరి ముసుగులో సైబర్ నేరగాళ్లు కూడా ఇంటికి రావచ్చని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో నోటుబుక్కుల పంపిణీ



ప్రజా గొంతుక పెబ్బేరు

తెలంగాణ మోడల్ స్కూల్ %ఱ% జూనియర్ కళాశాల పెబ్బేర్ లో ఈరోజు మధ్యాహ్నం పెబ్బేర్ మండల విద్యాధికారి జయరాములు గారిచే ఇంటర్ చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు.వనపర్తికి చెందిన దాత విష్ణుమూర్తి తండ్రి గారెట్కన చిన్నయ్య గారి స్మారకార్థం దాదాపుగా 500 నోట్ పుస్తకాలను వితరణ చేయడం జరిగింది.మోడల్ స్కూల్ %ఱ% జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరు తేవాలని ఆయన మాట్లాడారు.యం.ఈ.ఓ. జయరాములు మాట్లాడుతూ....ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రస్దాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిన్నగోపాల్ ,చిన్నయ్య,విజయలక్ష్మి,మంగమ్మ,,డా.బుచ్చయ్య,అబ్దుల్ మోసిన్ ఫకీరయ్య,నర్సింహులు,డా.నాగరాజు, రమేశ్ ,వేణుగోపాల్ ,నాగమణి,రవి కుమార్ ,ఖదీర్ , హాఫీజ్ హేమలత,,అంజనీదేవి,సాహిత్య ,వేణుగోపాల్ ,ఉదయలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 12 :




మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామపంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. యాదవరావు రైస్ మిల్లులో వడ్ల పొట్టను డీసీఎం లో నింపుతుండగా ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే దంతాన్ పల్లి గ్రామానికి చెందిన చిట్టబోయిన శంకర్ తన డిసిఎం లో వడ్ల పొట్టు నింపుకోవడానికి అదే గ్రామానికి చెందిన లింగంపల్లి యాదగిరి 45 ని దంతాన్ పల్లి గ్రామంలో రైస్ మిల్ తీసుకెళ్లాడు అయితే యాదగిరి డీసీఎం లో ఉన్న విషయం చూసుకోకుండా శంకర్ జెసిపి డ్రైవర్ రమేష్ యాదగిరి పై పొట్టు నింపారు. దీంతో యాదగిరి ఊపిరాడక మృతి చెందాడు. డీసీఎం పూర్తిగా నిండిన తర్వాత యాదగిరి కోసం వెతికారు. అతనికి ఫోన్ చేయగా శబ్దం గుర్తుపట్టి డీసీఎం లోని వడ్ల పొట్టు మళ్లీ ఖాళీ చేసిన తర్వాత మృతుడు దాంట్లోనే ఉండి శ్వాస ఆడక చనిపోయిన విషయం గుర్తించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు వాహన డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల చనిపోయాడని మృతుని బంధువులు,కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలాన్ని శివంపేట ఏఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది, వెల్దుర్తి ఎస్సై సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వాన

### పత్రికను అందజేసిన గౌడ సంఘం సభ్యులు



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగే శ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ బోనాల మహెూత్సవం కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన చౌటుప్పల్ పట్టణ గౌడ సంఘం సభ్యులు

## పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శి పల్లె వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించిన సుతారి శ్రీనివాసరావు

ప్రజా గొంతుక న్యూస్ ,హుజూర్ నగర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డికి సుతారి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు కుటుంబంలో జన్మించి సిపిఎం పార్టీలో అంచలంచలుగా సామాన్య కార్యకర్త నుండి జిల్లా కమిటి సభ్యుడి స్థాయికి ఎదిగి హుజూర్ నగర్ పట్టణ పార్టీకి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు రేపాకుల మురళితో కలిసి మంగళవారం గజమాల శాలవతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు

## కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన బీ.సీ కమిషన్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్,జిల్లా ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యలతో కలిసి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## కోరుట్లలో బిజెపి సంస్థాంగత ఎన్నికల కర్యశాల



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని కటకం సంగయ్య పంక్షన్ హాల్లో మంగళవారం రోజున భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా సంస్థాంగత ఎన్నికల కర్యశాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ శ్రీనివాసరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రాగుల సత్యనారాయణ, యాదగిరి బాబు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కన్నం అంజయ్య, నరేందర్ రెడ్డి మరియు జిల్లా మండల పదాధికారులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్కట్పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కు వచ్చిన లేడీ అఘోరీ..



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్: 12

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన లేడీ అఘోరి..సామాన్య భక్తుల్లాగా క్యూ లైన్ లో నిలబడి దేవుడి దర్శనం చేసుకున్న అఘోరి..లేడీ అఘోరిని చూడటానికి పోటీపడిన భక్తులు..భక్తులతో సరదాగా మాట్లాడిన లేడీ అఘోరి..

## కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం.. కటారా! లగచర్ల దాడిపై రాంప్రసాద్ గౌడ్ సంచలన కామెంట్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



లగచర్ల గ్రామంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దాడి ఘటనపై కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ స్పందించారు. ఈ మేరకు ఆయన మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. వికారాబాద్ కలెక్టర్ పై దాడి కేసులో సంచలన విషయాలు అంటూ పేర్కొన్నారు. దాడి చేసేలా జనాలను రెచ్చగొట్టిన వ్యక్తిని పోలీసులు గుర్తించారని తెలిపారు. దాడి చేసేందుకు కుట్ర చేసిన వ్యక్తి పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు సురేష్‌గా పోలీసులు గుర్తించారని వెల్లడించారు. దాడి జరిగే కొన్ని గంటల ముందు పట్నం నరేందర్ రెడ్డితో 42 సార్లు సురేష్ మాట్లాడారని ఆరోపించారు. సురేష్ తో మాట్లాడుతూ 6 సార్లు కేటీఆర్ తో ఫోన్లో మాట్లాడిన పట్నం నరేందర్ రెడ్డి అంటూ ఆరోపించారు. సురేష్ పై రేప్ కేసుతో సహా పలు కేసులు ఉన్నాయని, సురేష్ పై కేసులు తొలగించేలా పట్నం నరేందర్ రెడ్డి సహాయం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఫార్మా కంపెనీల కోసం భూముల సేకరణపై వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వం సోమవారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రణరంగంగా మారిన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై జరిగిన దాడి ఘటనలో పలువురు గ్రామస్థులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.

## ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ



ప్రజా గొంతుక నవంబర్ 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కంపగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించిన ఐటిసి సంస్థ.ఆ పుస్తకాలను ప్రదానోపాధ్యాయురాలు ఎల్ సుజాత విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.ఐటిసి సంస్థ ఆధ్వర్యంలో మా పాఠశాలలో చదువుతున్న గ్రామీణ పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నోట్ పుస్తకాలు తీసుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని,ఐటిసి సంస్థ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కోరారు.

## హోటల్ గదిలో మహిళ అనుమానాస్పద మృతి

ఝాన్సీ అనే మహిళ మృతి...!!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:
నల్లగొండ నవంబర్:12



నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్గేట్ వద్ద గల హోటల్ సిబ్బంది నివాసం రూమ్ లో వివాహిత ఝాన్సీ అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతికి కారణమైన నిందితుడు శ్రీకాంత్ పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేశారు. ఝాన్సీ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసు వారు సమగ్ర విచారణ జరుపుతున్నారు.

## ఆడబిడ్డల పెళ్లికి అండగా ఉంటాం

పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో కర్రె నర్సింలు కూతురు పెళ్లి సందర్భంగా ఘనపూర్ గ్రామంలో మేము సైతం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల పెళ్ళికి మానవత్వ హృదయంతో 11,000 వేల రూపాయలు పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ ఆర్థిక సాయం అందించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేము సైతం కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ విషయంలో పలువురు గ్రామ పెద్దలు రాఘవేందర్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చంద్రయ్య,రాజశేఖర్, భీమయ్య,శ్రీనివాస్,నరేష్,నర్సింలు కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టి యు ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కానుగు శేఖర్ ముదిరాజ్ నియామకం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కానుగు శేఖర్ ముదిరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామకం చేసినారు. కానుగు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఫోరం యాదద్రి జిల్లా అధ్యక్షులు బాలయ్య కు మరియు ఫోరం పెద్దలకు ,నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## మంచి మనసున్న ఆత్మీయ సోదరుడు పేరూర్ వాస్తవ్యులు చవ్వాకుల రాజు" స్వామి..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా:నవంబర్::12



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అక్షర కిరణం హాలియా అంగడి బజార్ మానసిక వికలాంగుల ఆశ్రమం లోని పిల్లలకు" అన్నదానం" చేశారు..
స్వామి మీకు మీ కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్ప కరుణ మీ పై ఉండాలని..కోరుకుంటూ సదా మీ సేవలో మీ అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయం. హాలియా

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మ నాగవరం గ్రామములోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధి మరియు నిర్మాణ కార్యక్రమం లో భాగంగా దేవాలయ ధర్మకర్త శ్రీ వరకాంతం సురేందర్ రెడ్డి అమృత గార్ల ప్రోత్సాహం తో భక్తుని సహకారం తో శ్రీ ఆంజనేయ స్వామి కి మకర తోరణం అందివ్వడం జరిగింది.వారికి వారి కుటుంబానికి శ్రీ రామచంద్ర స్వామి వారి కరుణ కృటక్షాలు ఎల్ల వేళలా ఉండాలని దేవాలయ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు

## రెడ్ల రేపాక లో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత




వలిగొండ: నవంబర్ 12, ప్రజా గొంతుక ప్రతినిధి:

అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై వి. యుగేందర్ గౌడ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో గల శ్రీ ఆంజనేయ బిన్నీ రైస్ మిల్ లో అశోక లేలాండ్ లారీ నెంబర్ %టాజూ-22ఔ%-9699 లో పిడిఎస్ బియ్యాన్ని లోడ్ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రంగు ప్లాస్టిక్ సంచుల్లో నింపిన 24 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు, ఇట్టి బియ్యాన్ని రైస్ మిల్లు యజమాని పంతంగి రాజు తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తన మిల్లులో నిల్వ ఉంచుకున్నట్లు ఆయన అంగీకరించారని కావున ఇట్టి విషయంపై పంచనామ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి యుగంధర్ గౌడ్ తెలిపారు

## నవంబర్ 16వ తేదీ లోపు క్యాడర్ ఫిక్సషన్, బేసిక్ పే వేతనం అమలు చేయాలి జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరికీ - ఎన్ హెచ్ ఎం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి :



వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ 78 క్యాడర్లలో సుమారు 17,541 మంది పనిచేస్తున్నారని, వారందరికీ క్యాడర్ ఫిక్సేషన్ చేయాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరికి బేసిక్ పే వేతనం అమలు చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.చాలా సంవత్సరాల నుంచి చాలిచాలని వేతనాలు తీసుకుంటూ ప్రజల కాపాడటంలో ప్రాణాలను అత్యంత కీలక పాత్ర ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు పోషిస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు గైడెన్స్ 2016లో ఇచ్చిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ,బేసిక్ పే అమలు చేయాలని, గత ప్రభుత్వం విడుదల చేసిన పి.ఆర్.సి బకాయిలు 7 నెలల వెంటనే చెల్లించాలని,ఎన్.హెచ్.ఎంఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 రోజుల క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలిని , హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ,మహిళ ఉద్యోగస్తులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీలను ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో భర్తీ చేయాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలనీ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నవంబర్ 16 వ తేదీ లోపు పై సమస్యలు పరిష్కరించాలని, క్యాడర్ ఫిక్సేషన్ లో ఎలాంటి అవ కతవకలు జరగకుండా ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగి యొక్క మూల వేతనం ఉండే విధంగా ఒక కొత్త జీవో రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 16వ తేదీ లోపు బేసిక్ వేతన సవరణ జరగకపోతే , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ సమ్మెకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లెత్తుల రాజేంద్ర పాణి

ఉపాధ్యక్షులుగా పెట్టం మల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిందం చంద్రశేఖర్
మంచిర్యాల్ జిల్లా వాసులకు సముచిత స్థానం



మంచిర్యాల నియోజకవర్గం, నవంబర్ 12, ప్రజా గొంతుక: హైదరాబాదులో ట్రస్మా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ట్రస్మా బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంచిర్యాల జిల్లాకు చెందిన మల్లెత్తుల రాజేంద్రపాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలియజేశారు. మల్లెత్తుల రాజేంద్ర పాన్ గత 30 సంవత్సరాలుగా ప్రైవేటు పాఠశాలల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి వల్ల ఈ పదవి వరించింది ఈయన గతంలో జిల్లాలో సింగపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పనిచేసి ఎంతోమంది ప్రజల ఆధార అభిమానాలు చురగున్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర పాణి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ అనిల్ కుమార్, ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాకు చెందిన పెట్టం మల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లక్షెట్టిపేటకు చెందిన చిందం చంద్రశేఖర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమించారు. ఎన్నికైన జిల్లా నాయకులు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. వీరి ఎన్నిక పట్ల జిల్లాలోని ట్రస్మ నాయకులు జిల్లా కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ భూముల సర్వే అంశాలపై అధికారులతో రివ్యూ...

ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే, ధాన్యం కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ధర్మారం మండలంలోని భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట్ భూమి పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను చేపట్టామని అన్నారు. ధర్మారం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ తెలిపారు.ధర్మారం మండలం పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత ఎక్కడ జరగడానికి వీలు లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఎప్పటికప్పుడు జరగాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గని సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, హమాలీల కొరత ఎక్కడ రాకుండా చుట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణు, డి. సి. ఓ.శ్రీమాల, ఏ . డి.సర్వే శ్రీనివాస్,ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ప్రారంభించిన రాము మెడికల్ అండ్ జనరల్ స్టోర్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రఘు థియేటర్ మెయిన్ రోడ్డు రాము మెడికల్ అండ్ జనరల్ స్టోర్ కవ్వాల రాము తన నూతన స్వగృహం లోకి మార్చబడినది. ఈ సందర్భంగా మిత్రులు లయన్ నీలి ప్రకాష్. దొడ్డి తాతారావు.పటేల్. సీనియర్ పాత్రికేయులు కొంగూరి రమణారావు.జవ్వాది మురళి. మరియు రౌతు నరసింహారావు.దల్లి సత్యనారాయణ.గోరంట్ల వెంకన్న. గోరంట్ల శీను.ఇనుప కోళ్లసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

దళారులను నమ్మి మోసపోవద్దు రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంఅన్నదాతలు అధైర్య పడవద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం ప్రభుత్వ గిట్టుబాటు ధర 2320,సన్నరకానికి 500రూ"లు బోనస్ చెల్లింపు



డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో పిఏసిఎస్ ద్వారా బండ వెలికిచర్ల,అంతారం, పుట్టా పహాడ్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో 6 గ్యారంటీలలో భాగంగా ఒకటి సన్న రకాల వడ్లకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు ఇస్తున్నామని అన్నారు.ప్రభుత్వం కలిపించిన గిట్టుబాటు ధర 2,320 రూ "లు.అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ వరకు కొంటామని తెలిపారు.సన్న వడ్లు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా బోనస్ చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని పేర్కొన్నారు.పదవులు పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతల పై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని సూచించారు.ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని తెలిపారు.గన్ని బ్యాగులు,ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని వారు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోని,డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా నాయకులు బాల్ రెడ్డి,ఎంపీటీసీ ఆనందం,గోవర్ధన్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అన్నదాతలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాటలో విద్యుత్ అధికారులు...





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి మండలం ఫలితం గ్రామంలో మంగళవారం రోజున విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం వినియోగదారులతో మాట్లాడుతూ, గ్రామం లో విద్యుత్ సమస్యలు ఉన్నాయా అని రైతులతో అడుగుతూ ఏ సమస్యలు ఉన్న తెలిపాలని విద్యుత్ సిబ్బంది ఏ సమయం లో నైనా వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నారని ,రాత్రి సమయం లో కూడా లైన్ లలో గాని ట్రాన్స్ఫార్మర్ ర్ ల గాని సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి విద్యుత్ పునరుద్ధరిస్తున్నారని రైతులు తెలిపారు రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు, ఫ్యూజులు, స్టార్టర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు, మోటర్ లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు.రైతులు లోవోల్టేజి సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని టిజిఎన్పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం అన్నారు. కెపాసిటర్ మోటార్లకు ఉంటె మోటార్ మన్నికగా ఎక్కువ కలం పనిచేస్తాయని లో వోల్టాజి సమస్యలు కూడా ఉండవని తెలిపారు . వంగిన స్థంబాలు , లూస్ లైన్లు , పాడైన ఐరన్ స్తంబాలు , లో వోల్టాజ్ సమస్యలు ఉన్న సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కి గాని విద్యుత్ సిబ్బందికి గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు. పొలాల చుట్టు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, తద్వారా రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికా కుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తో పాటు పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి , డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బి. రవి , రవిచందర్ ఏ ఈ మరియు సెక్షన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన పొదెం వీరయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ.ఎం.ఆర్.ఎస్ )ను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య , గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు తో కలిసి మంగళవారం ఉదయం సందర్శించారు.ఇటీవల ఈ రెసిడెన్షియల్ స్కూల్లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటన నేపథ్యంలో పొదెం వీరయ్య ఈ స్కూల్ ని సందర్శించడం గమనార్హం. ఆర్.సి.ఓ శ్రీ కె నాగార్జున రావుని తీసుకొని ఈ స్కూలుకు వెళ్లి మరీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో, స్టాఫ్ తో విడివిడిగా సమావేశమై పొదెం వీరయ్య అనేక సంఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంశాన్ని కులంకషంగా విని, అనేక వివరాలను ఆయన రాబట్టారు. చదువుకునే పిల్లలు ఇటువంటి సంఘటనలకు పాల్పడటం సరైంది కాదని,పాఠశాల నిర్వహణ తీరులో మార్పులు రావాలని, విద్యా ప్రగతి దేయంగా ప్రతి ఒక్కరు కష్టంచి పని చేయాలని, ఈ క్రమంలో విద్యార్థినిల యొక్క సమస్యలను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పిల్లల విద్య,ఆరోగ్యం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆర్సీఓకు తెలిపారు. పిల్లలకు యోగ, అనేక మంచి విషయాలకు సంబంధించిన కౌన్సిలింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించాలని సూచించారు. అనారోగ్య బారిన పడిన పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని, తరచూ వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఉన్నతాధికారులు కూడా తరచూ, విద్యాసంస్థలను పరిశీలించాలని, తద్వారా మెరుగైన విద్యతోపాటు, హాస్టల్స్ నిర్వహణ సజావుగా ఉండేలా దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆర్సిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన సంఘటనలు మరలా పునరావతం కాకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ఎడ్యుకేషన్ స్కిల్స్ ను పొదెం పరిశీలించారు. పిల్లల రీడింగు, రైటింగ్ స్కిల్స్ ను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆదివాసి సంఘాల నేతలతో కూడా పొదెం ముచ్చటించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్స్ మరమ్మత్తుల ప్రతిపాదనలు సమర్పించాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలో ఉన్న ఎస్సీ ,బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి జిల్లాలో బీసీ ,ఎస్సీ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ఎస్సీ బీసీ సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ గురుకులాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేయాలని, అక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతులు పరిశీలించాలని, హాస్టల్స్ లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు అవసరమైన ఇతర మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారుచేసి నవంబర్ 20 నాటికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పిల్లల భోజనంలో వాడే కూరగాయల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వార్డెన్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి...






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :మండలంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేనె శాతం రాగానే వరులు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, మరియు మండల ఎమ్మార్వో యాకన్న సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి....



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరఫున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మానవత దృక్పథంతో ఎమ్మెల్యే సహాయం




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,పడమటి కేశవపూర్ గ్రామంలో పక్షవాతం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు, తన కూతురు వివాహానికి సహాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబానికి జనగమ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అండగా నిలిచారు.పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన రావుల ఆనందం పక్షవాతం వచ్చి ఆర్థికంగా ఇబ్బందులకు గురై కూతురు వివాహానికి సహాయం కోసం ఎదురు చూస్తున్నాడని, చల్ల ఇండస్ట్రీస్ అధినేత ,సామాజికవేత్త చల్ల శ్రీనివాస్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేకు తెలియజేయడంతో మానవత దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే 25 వేల రూపాయలు వెంటనే వారితో పంపించారు. ఆ డబ్బులను చల్ల శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారికి అందించారు .ఆ కుటుంబం ఉన్న పరిస్థితులలో , ఎమ్మెల్యే సహాయం అందించడంతో వారు ఎమ్మెల్యే కు రుణపడి ఉంటామని వారి సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేము అని తెలియజేశారు.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు

## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి తనయుడు యువ నాయకులు, డైనమిక్ లీడర్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి గోపాల్ నగర్ గ్రామం నుండి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులందరూ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో యువత, ప్రజలతో కలిసిపోయిన విధానాన్ని,కష్టపడిన తీరును గుర్తుకు చేశారు, రాబోయే రోజుల్లో మంచి నాయకుడిగా ఎదిగి జనగామ ప్రజలకు అండగా ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ,మాజీ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య, పిట్టల రాములు, గంగరబోయిన మహేందర్ ,గంగరబోయిన ఐలయ్య, బేడ బుడగ జంగాల జన సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చింతల కర్ణాకర్, నీల నవీన్, జలంధర్, సిరిపతి సాయి, చింతల అజయ్, పిట్టల సాయి, నీల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

## యువ నాయకుడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నియోజకవర్గం లో ఎంతో కృషి చేసిన యువ నాయకుడు డైనమిక్ లీడర్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు.ఈ సందర్భంగా హైదరాబాదులో వారి ఇంటి వద్ద వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడు లాగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలకు, నాయకులకు కష్టమంటే వెంటనే స్పందించే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి అని అన్నారు. వారికి మరోసారి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, డైనమిక్ లీడర్, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్బంగా కొడవటూరు సిద్దేశ్వరా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదం అందించి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ,నాయకుల తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ , పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు,సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తుల నుండి 71,690/- రూపాయల నగదు, 09 మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్ లు, పేక ముక్కలను స్వాధీనంపరుచుకున్నారు.మరో ఇద్దరు పారిపోయినారు.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, నాలుగు బైక్ లు, సెల్ ఫోన్లు , పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించారు.